News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :230 | ఖమ్మం | మంగళవారం సెప్టెంబర్ 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హులే..! పంచాయతీరాజ్ చట్టంలో నో ఛేంజ్




- ఏపీలో ఎత్తేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలోనూ ఎత్తేస్తారని అప్పట్లో ప్రచారం
- ఎలాంటి సవరణలు చేయని ప్రభుత్వం
- పాత రూల్స్ ప్రకారమే ఎన్నికలకు..!

హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల హడావుడి మొదలైంది. మూడు విడుతల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనుంది. అదే విధంగా రెండు విడుతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సంతానం లిమిట్ ఎత్తేశారా..? లేదా..? అన్న అంశం హాట్ టాపిక్?గా మారింది. ఆంధ్రప్రదేశ్?లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతానం లిమిట్ ఎత్తివేశారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. తర్వాత పలు మార్పులు జరిగాయి. 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాన్ని టచ్ చేయలేదు. పాత పద్ధతికే రైట్ చెప్పింది. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. గతేడాది డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తేసే యోచనలో ఉన్నట్టు తెలిపారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు అనర్హులని తేల్చింది. ఇటీవలి కాలంలో దక్షిణాదిలో జనాభా తగ్గిపోతోందని, ఈ క్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు తగ్గే చాన్స్ ఉందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలను కనాలని ఆదేశించారు. ఈ మేరకు ఏపీలోని పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. దీంతో తెలంగాణలో సవరిస్తారని చర్చ జరిగింది. ఇటీవల పంచాయతీరాజ్ చట్టంలోని

వివరాలు 2లో..




# మోగిన ఎన్నికల నగారా..

## స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్
## అమల్లోకి ఎన్నికల కోడ్

- అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ
- రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలు
- అక్టోబర్ 9న ఎంపీటీసీ, జెడ్పీటీసీ షెడ్యూల్
- మూడు దశల్లో పంచాయతీ ఎలక్షన్స్
- అక్టోబర్ 17న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్
- నవంబర్ 11 వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత**
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15
ఎన్నికల తేదీ- అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత**
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 19
ఎన్నికల తేదీ- అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు- నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**
నామినేషన్ల స్వీకరణ- అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు- నవంబర్ 8.

## కరూర్ తొక్కిసలాట ఘటన.. టీవీకే కీలక నేత అరెస్ట్

- కరూర్‌లో విజయ్ సభ తొక్కిసలాటలో 41 మంది మృతి
- కేసులో టీవీకే పశ్చిమ జిల్లా కార్యదర్శి మదియళగన్ అరెస్ట్
- ప్రధాన కార్యదర్శి ఆనంద్ ఫోన్ స్విచ్ ఆఫ్, ఆచూకీ గల్లంతు
- ఘటనపై జ్యుడీషియల్ విచారణకు సీఎం స్టాలిన్ ఆదేశం
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన ముగ్గురి అరెస్ట్




తమిళనాడులోని కరూర్‌లో నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట కేసులో దర్యాప్తు వేగవంతమైంది. 41 మంది ప్రాణాలను బలిగొన్న ఈ దుర్ఘటనకు సంబంధించి పార్టీ పశ్చిమ జిల్లా కార్యదర్శి మదియళగన్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది.గత వారం కరూర్ సమీపంలోని వేలాయుధపాలయంలో జరిగిన ఈ సభలో విజయ్ ప్రసంగం ముగించిన తర్వాత తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సభా ప్రాంగణంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జనం భయాందోళనలకు గురయ్యారు. చీకట్లో బయటకు వెళ్లే దారుల వైపు, బ్యాకప్ లైట్ల వైపు పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది.

వివరాలు 2లో..

## ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే గెలుపు

- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల... బీఆర్ఎస్ దే గెలుపన్న కేటీఆర్
- ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు తమదేనన్న కేటీఆర్
- కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల మోసాన్ని ఎండగడతామని ఉద్ఘాటన
- ప్రజలకు గుర్తుచేసేందుకే 'బాకీ కార్డులు' తెచ్చామన్న బీఆర్ఎస్

వివరాలు 2లో..



తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే గెలుపని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు తమ పార్టీ పూర్తి సన్నద్ధతతో ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు బాకీ పడిందని, వారి మోసాన్ని ప్రజల ముందు ఉంచేందుకే 'బాకీ

## పంచాయతీ కార్యదర్శులకు రూ.104 కోట్లు.. ఒకేసారి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్



- రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ.. అకౌంట్లలో నిధులు జమ
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు

హైదరాబాద్: దసరా పండుగ వేళ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఒకేసారి భారీ మొత్తంలో నిధులను విడుదల చేసింది. పంచాయతీ సెక్రటరీల

వివరాలు 2లో..

## సరూర్ నగర్ భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు


- అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డులు
- ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుక
- హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి




తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లోని సరూర్ నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ఈ ఘనత సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అలాగే అతిపెద్ద బతుకమ్మగా ఈ కార్యక్రమం రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధన లక్ష్యంగా సరూర్

వివరాలు 2లో..

## కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదు



- సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని పరిశీలిస్తున్నామన్న మంత్రి
- సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించారని వెల్లడి
- అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచారన్న కర్ణాటక నిర్ణానికి వ్యతిరేకంగా వాదనలు వినిపిస్తామన్న మంత్రి

వివరాలు 2లో..

## దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!




- దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు రూ. 3,700 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా
- దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ కేంద్రంగా జరుగుతున్న పైరసీ కార్యకలాపాలు
- పాప్‌కార్న్ డబ్బాలు, జేబుల్లో కెమెరాలు పెట్టి థియేటర్లలో రికార్డింగ్
- శాటిలైట్ కంటెంట్‌ను సైతం హ్యాక్ చేస్తున్న కేటుగాళ్ల ముఠా
- ప్రధాన నిందితుడితో సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

వివరాలు 2లో..

# దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!

తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా సినీ రంగాన్ని దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతిపెద్దదిగా భావిస్తున్న అంతర్జాతీయ పైరసీ ముఠా గుట్టును రట్టు చేసి, ఆరుగురు కీలక సభ్యులను అరెస్టు చేశారు. ఈ ముఠా కార్యకలాపాల వల్ల కేవలం తెలుగు ఇండస్ట్రీకే సుమారు రూ. 3,700 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా అత్యంత పకడ్బందీగా, ఆధునిక టెక్నాలజీని వాడుతూ పైరసీకి పాల్పడినట్లు విచారణలో తేలింది. థియేటర్లలోకి వెళ్లే ఏజెంట్లు పాప్‌కార్న్ డబ్బాలు, చొక్కా జేబులు, కూల్ డ్రింక్ టిన్లలో హై-ఎండ్ కెమెరాలు పెట్టి సినిమాలను చిత్రీకరించేవారు. రికార్డింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ స్క్రీన్ లైట్ కూడా ఆఫ్ అయ్యేలా ప్రత్యేక యాప్‌లను ఉపయోగించడంతో ఎవరికీ అనుమానం వచ్చేది కాదని పోలీసులు తెలిపారు. కొన్నిసార్లు థియేటర్లకు శాటిలైట్ ద్వారా పంపే కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను కూడా హ్యాక్ చేసి నేరుగా ఒరిజినల్ ప్రింట్లను దొంగిలించినట్లు సీపీ వివరించారు. ఇటీవల 'చసింగిల్' అనే సినిమా పైరసీకి గురైనట్లు అందిన ఫిర్యాదుతో ఈ కేసు దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలో జులై 3న వనస్థలిపురానికి చెందిన జానా కిరణ్ కుమార్ అనే ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఈ ముఠా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్ బయటపడింది. ముఠాలోని కీలక సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ వంటి దేశాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్‌లను వాడుతున్నట్లు గుర్తించారు. ఏజెంట్లకు చెల్లింపులను క్రిప్టో కరెన్సీ రూపంలో జరిపేవారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, "టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ ద్వారానే కాకుండా కొత్తగా 'ఎంవో' అనే పద్ధతిలోనూ పైరసీ చేస్తున్నారు. థియేటర్లలో కెమెరాలతో రికార్డ్ చేయడమే కాక, శాటిలైట్ సిగ్నల్ ను కూడా హ్యాక్ చేసి పైరసీకి పాల్పడుతుండటం ఆందోళన కలిగించే విషయం. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారు" అని అన్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తెలుగు, తమిళం, హిందీతో కలిపి సుమారు 40 చిత్రాలను పైరసీ చేసినట్లు ఆయన తెలిపారు.


## పైరసీకి, బెట్టింగ్ యాప్‌లకు లింక్.. నిర్మాత దిల్ రాజు కీలక ప్రకటన

తెలుగు సినీ పరిశ్రమ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కల్పించరాదని ఏకగ్రీవంగా తీర్మానించినట్టు ప్రముఖ నిర్మాత దిల్ రాజు వెల్లడించారు. సినిమా పైరసీ ముఠాలకు, బెట్టింగ్ యాప్‌లకు మధ్య సంబంధాలు బయటపడటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పైరసీకి వ్యతిరేకంగా పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పైరసీ కార్యకలాపాలపై జరిపిన ప్రాథమిక విచారణలో ఆసక్తికరమైన విషయాలు తెలిశాయి. పైరసీ వెనుక బెట్టింగ్ యాప్‌ల పాత్ర ఉన్నట్లు గుర్తించాం. అందుకే, మా పరిశ్రమ నుంచి ఇకపై ఎవరూ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయకూడదని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. ఈ నిర్ణయం పరిశ్రమతో పాటు ప్రభుత్వానికి కూడా మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పైరసీ వల్ల ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని దిల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. "సినిమా పరిశ్రమ ద్వారా ప్రభుత్వానికి 18 శాతం జీఎస్టీ వస్తుంది. కానీ పైరసీ వల్ల ఆ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పైరసీ పెరిగేకొద్దీ నేరాలు కూడా పెరుగుతున్నాయి" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ఒక గొప్ప సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, అయితే ఆ లక్ష్యానికి పైరసీ అనేది పెద్ద అడ్డంకిగా మారిందని దిల్ రాజు పేర్కొన్నారు. పైరసీని అరికట్టడంలో హైదరాబాద్ పోలీసులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోరాటంలో పోలీసులకు సినీ పరిశ్రమ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## రంపచోడవరం జాబ్ మేళాలో 80 మంది ఎంపిక

రంపచోడవరం హెచ్డిఎఫ్సి సారథ్యంలో అంబుజా ఫౌండేషన్ లో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు .జాబ్ మేళాకు సుమారుగా 200 కి పైగా హాజరయ్యారు మారేడుమిల్లి రంపచోడవరం, గంగవరం, వై రామవరం రాజవమ్మంగి అడ్డతీగల చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో హాజరవడం విశేషం అయితే వర్క్ స్కిల్స్ బట్టి సుమారు 80 మంది వరకు ఎంపికైనట్టు తెలిపారు.కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ రంపచోడవరం బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ ,ప్లేస్మెంట్ ఆఫీసర్ తులసీరామ్, అంబుజా ఫౌండేషన్ యాజమాన్యం ప్రశాంతి , భవిత ,సుధీర్ , భార్గవ్, సురేఖ , సన్నీ, వీర నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూలును సద్వినియోగం చేసుకోవాలి




ప్రైవేట్ నర్సరీ స్కూలుకు దీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతున్న ప్రీ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని గంగవరం ఐసిడిఎస్ సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి సూచించారు. సోమవారం గంగవరంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో 8వ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రీ స్కూల్ ద్వారా విద్యార్థులకు బొమ్మలు కథలు బొమ్మలు తయారీ తో విద్యాబోధన చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి ,అంగన్వాడి వర్కర్ సుజాత, సహాయకురాలు చెల్లయమ్మ ,ఆశ వర్కర్ రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదు

కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తి లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని ఆయన వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి సంఘానికి నీటి పారుదల శాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని వెల్లడించారు. రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని ఆయన అన్నారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అల్మట్టి ఎత్తు పెంచవద్దనే అంశంపై సుప్రీంకోర్టులో

స్టే ఉందని తెలిపారు. అల్మట్టి ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకమని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తామని తెలిపారు. వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. రేపు ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రిని కలుస్తానని చెప్పారు.

# మోగిన ఎన్నికల నగారా..

రాష్ట్రంలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి తెరలేచింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. విడుదలైన షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముందుగా మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. అక్టోబర్ 23న తొలి విడత, అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ నిర్వహిస్తామని ఎన్నికల కమిషనర్ వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నట్లు రాణి కుముదిని తెలిపారు. తొలి విడతకు అక్టోబర్ 31న పోలింగ్ జరుపుతారు. ఇక రెండో విడతకు నవంబర్ 4న పోలింగ్ నిర్వహిస్తారు. మూడో విడతకు నవంబర్ 8న పోలింగ్ పూర్తి చేస్తామని ఆమె వెల్లడించారు. సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తామని కమిషనర్ తెలిపారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 555 మండలాల పరిధిలో ఈ ఎన్నికలు జరుగుతాయని, మొత్తం 5749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 1.12 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన గెజిట్లను కూడా ఆదివారం సాయంత్రమే విడుదల చేశామని ఆమె వెల్లడించారు.

# ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే గెలుపు

- మొదటి పేజి తరువాయి
కార్డులు' తీసుకొచ్చామని తెలిపారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 'గ్యారెంటీ కార్డుల' పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను గారడీ చేసిందని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించిందని, కాంగ్రెస్ చెప్పిన 'అభయహస్తం' కాస్తా 'భస్మాసుర హస్తం'గా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మోసాన్ని ప్రజలకు గుర్తు చేసేందుకే తమ పార్టీ 'బాకీ కార్డుల'ను తెరపైకి తెచ్చిందని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉన్న హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోవడం మానేసి, కొత్త నగరాన్ని నిర్మిస్తానంటూ ఆయన ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనపై గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో
తాజా రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఏ ఎన్నికలు ఎదురైనా బీఆర్ఎస్ విజయం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# కరూర్ తొక్కిసలాట ఘటన.. టీవీకే కీలక నేత అరెస్ట్

మొదటి పేజీ తరువాయి
ఈ ఘటనలో మహిళలు, చిన్నారులతో సహా 41 మంది మృతి చెందగా, 60 మందికి పైగా గాయపడ్డారు.
ఈ కేసు విచారణను రాష్ట్ర ఉన్నత పోలీస్ యంత్రాంగం తీవ్రంగా పరిగణిస్తోంది. మొదట కరూర్ డీఎస్పీ సెల్వరాజ్ ఆధ్వర్యంలో ఉన్న దర్యాప్తును, మరింత లోతుగా విచారించేందుకు అదనపు ఎస్పీ ప్రేమానంద్‌కు అప్పగించారు. మానవ ప్రాణాలకు ప్రమాదం కలిగించడం, ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించడం వంటి ఐదు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, సంయుక్త ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్‌లపై అభియోగాలు మోపారు. ప్రస్తుతం ఆనంద్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేరని పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం.. ముగ్గురి అరెస్ట్
మరోవైపు, ఈ ఘటనపై సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న వారిపై కూడా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. వదంతులు వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణలపై పెరుంబక్కంకు చెందిన సాగయం (బీజేపీ), మంగాడుకు చెందిన శివనేశన్ (టీవీకే), ఆవడికి చెందిన శరత్‌కుమార్ (టీవీకే సోషల్ మీడియా నిర్వాహకుడు) అనే ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ దుర్ఘటనపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది. సీఎం ఎంకే స్టాలిన్, బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. "జ్యుడీషియల్ విచారణకు ఆదేశించాం. బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలి" అని ఆయన కోరారు. అయితే ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేత పళనిస్వామి ఆరోపించారు. సభకు సరైన భద్రతా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# పంచాయతీ కార్యదర్శులకు రూ.104 కోట్లు.. ఒకేసారి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్

- మొదటి పేజి తరువాయి
పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం రూ. 104 కోట్లు రిలీజ్?చేసింది. ఈమేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. కాసేపట్లోనే పంచాయతీ కార్యదర్శి అకౌంట్లలో నిధులు జమకానున్నాయి. ఈ సందర్భంగా.. సీఎం రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. 'పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి రూ. 104 కోట్లు విడుదల చేశారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఇంత పెద్ద మొత్తాన్ని విడుదల చేయడం పంచాయతీ వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తుంది' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన ఐఎఫ్ఎంఎస్?చెక్కుల అమౌంట్ 104 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు టీపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

## సరూర్ నగర్ భారీ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

- మొదటి పేజి తరువాయి
నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మను ప్రత్యేకంగా రూపొందించారు. అనంతరం, ఒకేసారి 1354 మంది మహిళలు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బతుకమ్మ పాట పాడి అందరినీ అలరించారు.

## ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హులే..! పంచాయతీరాజ్ చట్టంలో నో చేంజ్

- మొదటి పేజి తరువాయి
రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం.. సెక్షన్ 21(3)ని సవరించలేదు. దీంతో ముగ్గురు పిల్లల నిబంధన యథాతథంగా ఉండనుంది. ఈ క్రమంలో పాత నిబంధనల ప్రకారమే సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి.

## 13 ఏళ్ల మిస్సింగ్ కేసు.. సామాన్యుల కేసులంటే ఇంత నిర్లక్ష్యమా? పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

పదమూడేళ్ల కిందట నమోదైన ఓ మహిళ అదృశ్యం కేసులో దర్యాప్తు పూర్తి చేయకపోవడంపై పోలీసుల తీరును హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. సామాన్య ప్రజలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో పోలీసులు ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి ఎందుకు అప్పగించకూడదో చెప్పాలని ప్రశ్నించింది. కేసు పురోగతిపై తాజా వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీని ఆదేశిస్తూ జస్టిస్ బట్టు దేవానంద్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే, పశ్చిమగోదావరి జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలేనికి చెందిన బండారు ప్రకాశరావు తన కుమార్తె మంగాదేవిని మోహన్‌బ్రహ్మాజికి ఇచ్చి వివాహం చేశారు. అయితే 2012 అక్టోబరు 18న మంగాదేవి ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని ఆమె భర్త, ప్రకాశరావుకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో ఆందోళనకు గురైన ప్రకాశరావు, అదే రోజు తాడేపల్లిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే, కేసు నమోదు చేసి ఏళ్లు గడుస్తున్నా దర్యాప్తులో ఎలాంటి పురోగతి కనిపించలేదు. తన కుమార్తె ఆచూకీ కోసం ప్రకాశరావు సీఐడీ, కలెక్టర్, ఎస్పీ, మానవ హక్కుల కమిషన్ వంటి పలు అధికార యంత్రాంగాలకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆయన న్యాయం కోసం 2017లో హైకోర్టును ఆశ్రయించారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 29,**
ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు.

సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న అన్ని 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి





**సి కె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. “ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి” అని అన్నారు.

గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు” అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల అన్న ప్రసాదం

- సివిల్ ఇంజనీర్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం ఏరియా
- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సివిల్ ఏజీఎం రామకృష్ణ జయ శ్రీ దంపతులు.
- 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 29,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లో ఘనంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సివిల్ ఏజిఎం రామకృష్ణ వారి సతీమణి జయ శ్రీ విచ్చేసి దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజిఎం రామకృష్ణ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్ నందు శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ దాదాపుగా వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు మీడియా మిత్రులకు అమ్మవారి కరుణ కటాక్షాలు అందరి మీద ఉండాలని కోరుకుంటున్నా నాని వారన్నారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దేవీ నవరాత్రులు సివిల్ డిపార్ట్మెంట్ ద్వారా వైభవంగా నిర్వహించడం జరిగిందని నవరాత్రులు ప్రతిరోజు అఖండ దీపారాధనల తో ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందనీ ప్రతి ఒక్కరిపై కరుణ కటాక్షాలు అష్టైశ్వర్యాలు ధన ధాన్యాలు సమృద్ధిగా అందరికీ చేకూరాలని దుర్గ దేవిని కోరుకుంటున్నామని జై బోలో దుర్గ భవానికి జే అంటూ భక్తి నినాదాలతో ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు ఆ దుర్గామాతని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది అవుట్సోర్సింగ్ సిబ్బంది యూనియన్ నాయకులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామంలో మూడు రిజర్వేషన్లు ....ఇద్దరే వ్యక్తులు...

- సర్పంచ్‌గా తల్లి, వార్డు మెంబర్ గా కొడుకు దావీదు ఏకగ్రీవం గా ఎన్నికయ్యే అవకాశం
- ఓ గ్రామంలో మూడు ఎస్సీ రిజర్వేషన్లు రాగా, గ్రామంలో ఇద్దరు ఓటర్లు మాత్రమే ఎస్సీ అభ్యర్థులు ఉండడంతో గందరగోళ పరిస్థితి



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండలం రాఘవాపురం గ్రామంలో ఒకే ఒక ఎస్సీ కుటుంబం ఉండగా.. తల్లి, కుమారుడు మాత్రమే ఉంటున్నారు కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామ సర్పంచ్ – ఎస్సీ మహిళ, 2వ వార్డు %–% ఎస్సీ మహిళ, 4వ వార్డు %–% ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయ్యాయి

ఇక సర్పంచ్‌గా తల్లి కాంపల్లి కోటమ్మ, 4వ వార్డు మెంబర్‌గా కొడుకు దావీదు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడింది

# ధర్మసాగర్ లో బతుకమ్మ సంబరాలు





**సీకే న్యూస్ సెప్టెంబర్ 29 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ లో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ రిజర్వాయర్ ప్రాంతంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేశారు. విచ్చేసినటువంటి వారికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీస్ సిబ్బంది ధర్మసాగర్ గ్రామ ప్రజల రాకపోకలకు అటంకములు కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటూ సాఫీగా పండుగ సంబరాలకు వారి సహకారాన్ని అందించినారు . ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ బిల్లుల అధికారి నవీన్, పోలీసు సిబ్బంది, ప్రభుత్వాధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామ ప్రజలు, పిల్లలు ,పెద్దలు పాల్గొన్నారు.

# పల్సం అంజమ్మ గారి దశదిన కర్మలో పాల్గొన్న ప్రముఖులు మండల నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతలగూడెం గ్రామంలో ఇటీవల పల్సం అంజమ్మ గారు అనారోగ్యం చేత పరమపదించినారు వారి దశదినకర్మ కుటుంబ సభ్యులు కలసిఈరోజు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రముఖులు మండల నాయకులు బంధువులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుటుంబ సభ్యులు పల్సం శ్రీరాములు పల్సం యాదగిరి పర్సం అంజమ్మ పల్సం కమలమ్మ పల్స ం% లింగస్వామి పల్సం విజయ పల్సం వెంకటేశం పలసం అర్చన పల్సం శ్రీను పల్సం మంగమ్మ పల్సం భాను పల్సం స్వాతి పల్సం అనుప్రియ పల్సం మల్లేశం పర్సం శివ పల్సం పద్మ పల్సం పవన్ బొడిగె రాములు బాలగోని సత్యనారాయణ బాలగోని నరసింహ గంధ మల్ల గోపాల్ బొరిగే యాదయ్య డాక్టరు ఉపేందర్ పల్సం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి.

- ఏటిసీలు విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు దోహదం.
- ఏటిసీల రూపకల్పనకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రుద్రంపూర్లో ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 29,** కొత్తగూడెం : వృత్తివిద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులు సర్టిఫికెట్లకోసం కాకుండా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఏరియా, 4 ఇంక్లైన్లో అధునాతన సాంకేంతిక కేంద్రం (ఏటీసీ)ని సోమవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ వృత్తివిద్యను అభ్యసించే విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు ఏటీసీల్లో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల యువతకు, విద్యార్థులకు ఏటీసీలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఐటిఐలను ఏటీసీలుగా మారుస్తూ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ప్రోత్సహించేందుకు ప్రతుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఇది నైపుణ్య శిక్షణ విస్తరణలో ఒక కీలక అడుగున అభినందించారు. ఏటీసీల ద్వారా యువతకు పారదర్శకమైన శిక్షణ అయిందించడం ద్వారా రాష్ట్రము టెనాలజీ హబ్ గా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేంద్రాన్ని యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, నాయకులూ తోట రాజు, ప్రిన్సిపాల్ గౌనెల రమేష్, సిబ్బంది, అధికారులు శోభన్ బాబు, బి రాము, నర్మద తదితరులు పాల్గొన్నారు.




# విప్పలలో బిఆర్ఎస్ కార్యకర్త పంజాల యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి

- వారి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సాయం అందజేసి న బిఆర్ఎస్ మండల నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
యాదాద్రి భువనగిరి:– జిల్లా ఆత్మకూరు (యం) మండలం కొరటికల్ గ్రామం మధిర ఇప్పల్ల లో బిఆరెస్ పార్టీ కార్యకర్త పంజాల యాదయ్య గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబానికి ఆత్మకూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, కూరెళ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, కొరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ గార్ల సహకారంతో 5000? రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోలిపురం లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, సీనియర్ నాయకులు ఎరుకల రాములు గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి గౌడ్, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, వాకిటి సత్తిరెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, నాగుల ఏడుకొండల రావు, సోలిపురం కృష్ణారెడ్డి, శ్రీరాముల కృష్ణ హరి, ఎలిమినేటి గోపాల్, జోగు స్వామి, నరకుడు బిందెల అంజయ్య, నాగుల స్వామి, జిల్లపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ అమ్మవారు ఎనిమిదవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి గా దర్శనం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఆత్మకూరు మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఎనమిదవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి గా దర్శనం ఇచ్చారు ఆలయ దర్మకర్త లు ఏనుగు సుగంధిని సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులకు విద్యార్థులకు ప్రత్యేక పూజ జరిపించారు నోటు పుస్తకాలు పలకలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్ రోహిణి మనోహర్ లాల్ ఎద్దు మత్యగిరి కోల లక్ష్మయ్య పాల్గొన్నారు అమ్మవారి సేవ ను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిఆర్డీవో ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ప్రకృతిని అమ్మగా కొలిచే పవిత్రమైన పండుగ బతుకమ్మ
- పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-29:** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం, ప్రకృతిని అమ్మగా కొలిచే పండుగ బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

తొమ్మిదవ రోజు సోమవారం సాయంత్రం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయాల్లో అట్టహాసంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ తో పూజించి మహిళలతో కలిసి మెలసి బతుకమ్మ ఆడి వారిని ఉత్తేజపరిచారు. తొమ్మిది రోజుల పాటు గౌరమ్మను కొలుచుకొంటూ బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ మహిళలు సంబురంగా అమ్మవారిని కొలుస్తూ సంతోష వాతావరణంలో పండుగ నిర్వహించారు.

ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని వివిధ వర్గాల మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట పాటలతో సందడి చేసారు.

ఈ వేడుకల్లో డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభోగంగా స్వామివారి గరుడ వాహన సేవ






**నక్కపల్లి (సి కె న్యూస్) సెప్టెంబర్ 29**
అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక నవహ్నిక బ్రహ్మోత్సవములలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చక బృందం సోమవారం సాయంత్రం గరుడ వాహన సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

దీనిలో భాగంగా ఉదయం నిత్య ఆరాధనలు యధావిధిగా నిర్వహించిన తర్వాత విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హోమములు నిర్వహించి సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపుచేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి జరిగింది. తరువాత నాలాయిర సేవాకాలములు రాజ భోగ నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు.

సాయంత్రం ఆస్థాన మండపంలో స్వామివారి ఉత్సవమూర్తులను అదిష్టింపజేసి విష్వక్సేన పూజ పుణ్యాహవాచనము నవ కలశ ఆరాధన నిర్వహించారు .

తరువాత స్వామివారి ఉత్సవమూర్తులను గరుడ వాహనము పై అధిష్టింపజేసి భక్తులు అందరిపై అర్చక స్వాములు వసంతపు నీళ్లను ప్రోక్షణ చేయగా భక్తులందరూ ఒకరిపై ఒకరు వసంతం జల్లుకుంటూ స్వామివారి యొక్క గ్రామ తిరువీధి సేవ వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి గరుడవాహన సేవలో పలు గ్రామాలకు చెందిన భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

తర్వాత సాయంకాల ఆరాధనలు విశేష ప్రసాద నివేదనలు విశేష హోమములు సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు నిర్వహించారు.

అనంతరం ఆలయంలో నాలాయర సేవాకాలములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించారు.

మధ్యాహ్నం ఆలయం వద్ద హెటిరో పరిశ్రమ వారిచే సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తుల అందరికీ ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

# ప్రపంచ హృదయ/ గుండె దినోత్సవం

- బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ..
- ప్రతి రోజు వ్యాయామం చేస్తూ.. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**(సి కె న్యూస్)** మనిషి పుట్టినప్పటి నుండి విరామం లేకుండా నిరంతరం పనిచేసే అవయవం గుండె అని, గుండె ను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా వుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్అన్నారు. తేది: 29.09.2025 నాడు ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోటిరెడ్డి పల్లి చౌరస్తా నుండి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరయ్యారు. మన వృత్తి జీవనంలో – ముఖ్యంగా పోలీస్ విధుల్లో – పని ఒత్తిడి ఎక్కువ గా వుంటుందని, నియమిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే అవకాశాలు ఉంటాయి. అందుకే శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించడం అత్యంత అవసరం అని, మనం రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండటం నిజమైన సంపద అని ఎస్పీ అన్నారు. సీపీఆర్ పట్లల ప్రజలందరూ అవగాహన కలిగి, అత్యవసర సమయాలలో సరైన పద్ధతిలో సీపీఆర్ చేయడం వలన హార్ట్ ఎటాక్ నుండి బయట పడవచ్చు అన్నారు. సీపీఆర్ గుదయించి సిబ్బందికి కూడా మరింతగా అవగాహన కల్పించడం జరుగుతుందని, అన్నారు. ఆరోగ్యకరమైన హృదయం ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవితం ఉంటేనే సంతోషకరమైన కుటుంబం, శక్తివంతమైన సమాజం వుంటుందని అందరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, బాలాజీ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా దేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు.



**(సి కె న్యూస్)**బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సోమవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దుర్గాదేవి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమరాధన కార్యక్రమాన్ని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు, పరవాడ పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి యూత్ నాయకులు చీపురుపల్లి శ్రీనివాసరావు, పైల పోతు నాయుడు, వార్డు మెంబెర్లు వర్రీ లక్ష్మీ, పైల హరీష్, పైల అప్పల నాయుడు సత్యవేణి, పైల అప్పారావు, పైల పైడం నాయుడు, పైల రాధ కృష్ణ, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్ కు అభినందనలు తెలిపి న వైసిపి నాయకులు.



**(సి కె న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి పార్లమెంట్ సమన్వయ కర్తగా నియమితులైనా బొడ్డెడ ప్రసాద్.సోమవారం ఉదయం 10 గంటలకు బోడ్డెడ ప్రసాద్ కార్యాలయంలో సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛ ఇచ్చి అభినందలు తెలిపిన రాంబిల్లి మండలం వైసార్సీపీ నాయకులు కాపు సంఘం ఉపాధ్యక్షులు ఉప్పులూరు నాయుడు,వై చక్రవర్తి,ఎస్ ధన్ రాజు, మోటూరు వీరబాబు.

# సరైన హామీ ఇవ్వకుండా వెళ్తున్న అనిత కాన్వాయిని అడ్డుకున్న మత్స్యకారులు





**నక్కపల్లి (సి కె న్యూస్) సెప్టెంబర్ 29** గత 16 రోజులుగా రాజయ్య పేటలో బల్క్ డ్రగ్స్ పార్కు వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేపడుతున్నారు. మత్స్యకారులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి రాష్ట్ర హెంమంత్రి అనిత సోమవారం విచ్చేసారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ రాజయ్య పేట చేపడుతున్న బల్క్ డ్రగ్స్ పార్కు విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, అన్ని పార్టీలు నాయకులు ప్రజలతో ఒక కమిటి ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. రాజయ్యపేట మత్స్యకారులు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామి ఇచ్చారు. దీంతో మత్స్యకారులకు మంత్రి సృష్టమైన హామి ఇవ్వలేదంటూ, మంత్రి తిరిగి వెళ్లుతుండగా మత్స్యకారులు, గ్రామస్తులు రోడ్డుపై బెఠాయించి, బల్క్ డ్రగ్స్ తక్షణమే రద్దు చేయాలని వ్యతిరేకంగా నినాదాలు చేస్తు మంత్రి కాన్యాయని అడుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రికత్త వాతావరణానికి చోటు చేసుకుంది. పోలీసులు మత్స్యకారుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు అక్కడ నుండి గ్రామస్తులు, మత్స్యకారులు వెళ్లగొట్టే ప్రయత్నంగా చేయగా మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ రద్దు చేయలంటూ లేని పక్షంలో మరింత ఉధృతం చేస్తామని రోడ్డు మీద బైఠాయించారు. హెూంమంత్రి బల్క్ డ్రగ్స్ పార్కు సృష్టమైన హామి ఇవ్వాలని బల్క్ డ్రగ్స్ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. హెూంమంత్రి కాన్వాయ్ దిగి బల్క్ డ్రగ్స్ పార్కు మత్స్యకారులు చేపడుతున్న నిరసన ప్రభుత్వ దృష్టి తీసుకువెళ్లతానని, అప్పటి వరకు బల్క్ డ్రగ్స్ పార్కు పనులు ఆపాలని అధికారులను ఆదేశించారు.

# ఖేడ్ నూతన ఎస్సై గా రాసుల శ్రీశైలం బాధ్యతల స్వీకారణ




**సెప్టెంబర్ 29 (సి కె న్యూస్) అబ్దుల్లా నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**
నారాయణఖేడ్ నూతన ఎస్సైగా రాసుల శ్రీశైలం సోమవారం బాధ్యతలు స్వీకరించరు, నారాయణఖేడ్ లో పనిచేసిన విద్య చరణ్ రెడ్డి పటాన్చెరు పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్లగా పటాన్చెరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీశైలం నారాయణఖేడ్ కు బదిలీపై వచ్చారు, ఇది ఇలా ఉండగా రాసుల శ్రీశైలం ఇంతకుముందు నారాయణఖేడ్ ఎస్సై గా పనిచేసి పటాన్చెరు కు బదిలీ పై వెళ్ళాడు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# క్యాల్షియం స్కోర్‌తో కాపాడుకోండి

గుండెపోటు తీవ్ర సమస్య. దీనికి మూలం గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో కొలెస్ట్రాల్, క్యాల్షియం పూడికలు ఏర్పడటం. దీంతో గుండెకు రక్త ప్రసరణ తగ్గుతుంది. కొన్నిసార్లు ఇవి ఉన్నట్టుండి రక్తనాళం గోడ నుంచి విడిపోవచ్చు. దీంతో రక్తనాళం చిట్లిపోయి, రక్తం గడ్డ కట్టొచ్చు. అప్పుడు రక్త సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. మరి పూడికలను ముందే గుర్తిస్తే? అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, గుండెపోటును నివారించుకోవచ్చు కదా. ఇక్కడే కరోనరీ ఆర్టరీ క్యాల్షియం స్కోర్ ఆపద్బాంధవుడిలా ఆదుకుంటోంది. గుండె ధమనుల్లో ఏర్పడే పూడికల్లో కొవ్వు మాత్రమే కాదు.. క్యాల్షియం కూడా ఉంటుంది. ఇది క్రమంగా గట్టిపడుతూ వస్తుంది (క్యాల్సిఫికేషన్). పూడిక పెద్దగా ఉన్నా కొన్నిసార్లు క్యాల్షియం మోతాదు తక్కువగా ఉండొచ్చు. చిన్న పూడికల్లో ఒక్కోసారి క్యాల్షియం ఎక్కువగా ఉండొచ్చు. ఇది ఎంత ఎక్కువగా ఉంటే పూడిక అంత ప్రమాదకరంగా పరిణమిస్తుంది. దీన్ని కార్డియాక్ సీటీ స్కాన్ పరీక్షతో గుర్తించొచ్చు. ఇది రక్తనాళాల్లో క్యాల్షియం మోతాదును లెక్కించి, స్కోర్‌ను తెలియజేస్తుంది. ఇది సున్నా నుంచి వెయ్యికి పైగా అగట్‌స్టన్ యూనిట్ల వరకూ ఉండొచ్చు. దీని ఆధారంగా గుండెపోటు ముప్పును చాలావరకూ ముందుగానే అంచనా వేయొచ్చు. ఉదాహరణకు- క్యాల్షియం స్కోర్ 0 ఉన్నవారికి పదేళ్ల కాలంలో గుండెపోటు వచ్చే అవకాశం 1-6% మాత్రమే ఉంటే.. 300 కన్నా ఎక్కువగా ఉన్నవారికి 13% నుంచి 26% వరకూ పొంచి ఉంటుంది.

**స్కోర్‌ను బట్టి తీవ్రత**

0: ఎలాంటి పూడికలు లేవని అర్థం. వీరికి గుండెపోటు ముప్పు చాలా తక్కువ.

1-10: క్యాల్షియం మోతాదు చాలా తక్కువగా ఉన్నట్టు. వీరికి గుండెపోటు ముప్పు 10% కన్నా తక్కువే.

11-100: స్వల్పంగా పూడిక ఉన్నట్టు. గుండెజబ్బు వచ్చే అవకాశం అంత ఎక్కువవేమీ లేదనుకోవచ్చు.

101-300: ఒక మాదిరి పూడిక ఉందని. వీరికి 3-5 ఏళ్లలో గుండెపోటు ముప్పు కాస్త ఎక్కువ.

300-400, అంతకన్నా ఎక్కువ: తీవ్ర పూడిక ఉన్నట్టు. వీరికి గుండెపోటు వచ్చే అవకాశం చాలా ఎక్కువ.

**ఎవరికీ పరీక్ష?**

గుండె క్యాల్షియం స్కోర్ పరీక్ష ఎవరికైనా ఉపయోగపడుతుంది. అయితే మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, శారీరక శ్రమ అంతగా చేయకపోవటం, కుటుంబంలో ఇప్పటికే ఎవరికైనా గుండెపోటు వచ్చి ఉండటం, పొగ తాగే అలవాటు, ఊబకాయం వంటి గుండెజబ్బు ముప్పు కారకాలు గలవారికి మరింత మేలు చేస్తుంది. ఈ ముప్పు కారకాల్లో కనీసం ఏ రెండు ఉన్నా 35-40 ఏళ్ల వయసులో ఒకసారి గుండె క్యాల్షియం స్కోర్ పరీక్ష చేయించుకోవటం మంచిది. అయితే గర్భిణులు దీన్ని చేయించుకోవద్దని గుర్తుంచుకోవాలి.

ఎన్నిసార్లు చేయించుకోవాలి?

మూడు నుంచి ఐదేళ్లకోసారి క్యాల్షియం స్కోర్ పరీక్ష చేయించుకోవటం మంచిది. అయితే తొలిసారి సున్నా స్కోర్ వచ్చినవారికి మాత్రమే మాటిమాటికీ చేయించుకోవటం ఉపయోగపడుతుంది. వీరికి ముప్పు ఇంకా తక్కువగానే ఉందో లేదో తెలుసుకోవటానికి తోడ్పడుతుంది. అదే తొలిసారే క్యాల్షియం స్కోర్ ఎక్కువగా ఉన్నట్టు తేలినవారు మాటిమాటికీ పరీక్ష చేయించుకుంటే పెద్ద ఉపయోగమేమీ ఉండదనే చెప్పుకోవచ్చు.

పూడికల తీరులూ తెలుస్తాయి

సీటీ స్కాన్ పరీక్షలో క్యాల్షియం స్కోర్‌తో పాటు పూడికల తీరుతెన్నులూ బయటపడతాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే పూడిక మృదువుగా ఉందని అర్థం. అదే క్యాల్షియం ఎక్కువగా ఉంటే గట్టిగా ఉందన్నమాట. కొన్నిసార్లు కొలెస్ట్రాల్, క్యాల్షియం రెండూ కలిసి ఉండొచ్చు. ఇవి చాలా ప్రమాదకరమైనవి. చిట్లిపోయే అవకాశం ఎక్కువ. పూడిక మీది పొర మందమూ స్కాన్ పరీక్షలో తెలుస్తుంది. పొర పలుచగా ఉంటే పూడిక చిట్లిపోయే ప్రమాదం ఎక్కువ.

ముందుగానే జాగ్రత్త పడొచ్చు

**క్యాల్షియం స్కోర్ ఎక్కువగా ఉన్నట్టయితే..**


కొలెస్ట్రాల్‌ను తగ్గించే స్టాటిన్లు వేసుకోవటం
మరింతగా వ్యాయామం చేయటం
ఆహారంలో మార్పులు చేసుకోవటం
అవసరమైన పరీక్షలు చేయించుకోవటం
తరచూ డాక్టర్‌ను సంప్రదించటం వంటి జాగ్రత్తలతో పెద్ద ప్రమాదం రాకుండా కాపాడుకోవచ్చు.

# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

## స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

## పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

## డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త



సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టామక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**లంగ్ కేన్సర్**

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

**బ్రెస్ట్ కేన్సర్**

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

**ఈసోఫాజియల్ కేన్సర్**

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

**ఓరల్ కేన్సర్**

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

**స్టామక్ కేన్సర్**

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టామక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

## జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

## వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

## నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి



మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.

మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి. ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

# వైట్ డ్రెస్ లో అందాలతో అదరహో అనిపిస్తున్న సోనమ్ కపూర్!

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ తాజాగా లండన్ లో మెరిసింది. ఫ్యాషన్ వీక్ లో భాగంగా తన అందాలతో అక్కడి వారిని మంత్ర మగ్ధులను చేసింది. తాజాగా ఫ్యాషన్ వీక్ లో భాగంగా వైట్ కలర్ డ్రెస్ ధరించి స్లీవ్ లెస్ టాప్ ఎద అందాలతో అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది. వైట్ కలర్ డ్రెస్ పై అందంగా.. పక్షి ఆకారంలో స్టోన్స్ తో పొదిగిన బ్లూ కలర్ ఎంబ్రాయిడరీ తో చేసిన డిజైన్ డ్రెస్ కే సరికొత్త అందాన్ని తీసుకొచ్చారు. తాజాగా సోనమ్ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అమ్మడి అందాలకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఎద అందాలను ఎక్స్పోజ్ చేస్తూ సోనమ్ కపూర్ ఇచ్చిన ఫోజులు స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్నాయి. ఈమె ఫోటోలు చూసిన నెటిజన్స్ కొంతమంది ఫైర్ ఎమోజీలను పెడుతుంటే.. మరికొంతమంది లవ్ సింబల్స్ షేర్ చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా సోనమ్ కపూర్ లండన్ లో తన అందాలతో అందరి దృష్టిని ఆకర్షించింది అని చెప్పడంలో సందేహం లేదు. సోనమ్ కపూర్ విషయానికి వస్తే.. 1985 జూన్ 9వ తేదీన ముంబై మహారాష్ట్రలో జన్మించింది. ఈమె తండ్రి ఎవరో కాదు ప్రముఖ నటుడు, నిర్మాత అనిల్ కపూర్ కూతురు. ఈయన దాదాపు 100కు పైగా చిత్రాలను నిర్మించిన విషయం తెలిసిందే. ఈమె సింగపూర్ లోని యునైటెడ్ వరల్డ్ కాలేజ్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఆసియాలో థియేటర్ ఆర్ట్స్ చదువుకుంది. 2005లో సంజయ్ లీల భన్సాలీ దగ్గర సహాయ దర్శకురాలిగా చేరిన ఈమె.. బ్లాక్ సినిమా కోసం అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేసింది. ఆ తర్వాత



సంజయ్ దర్శకత్వం వహించిన సావరియా అనే సినిమాతో 2007లో హీరోయిన్గా అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో ఫిలింఫేర్ పురస్కారం కూడా లభించింది. మూడు సంవత్సరాల తర్వాత 2010లో ఐ హేట్ లవ్ స్టోరీస్ సినిమాతో మొదటి కమర్షియల్ సక్సెస్ అందుకున్న ఈమె.. వరుసగా ఫ్లాప్ ల తర్వాత 2013లో వచ్చిన రాంఝనా సినిమా సక్సెస్ అవడంతో మళ్లీ ఈమె కెరియర్ గాడిన పడింది అని చెప్పవచ్చు. అలా వరుస సినిమాలలో చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ ఉంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వాటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించే ఈమె ఎన్నో బ్రాండ్లకు, ఉత్పత్తులకు అంబాసిడర్ గా కూడా వ్యవహరిస్తోంది. సోనం కపూర్ వ్యక్తిగత జీవిత విషయానికొస్తే.. 2018లో ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త ఆనంద్ ఆహుజాను వివాహం చేసుకుంది. 2022 ఆగస్టు 20న మగ బిడ్డకు జన్మనిచ్చింది ఈ ముద్దుగుమ్మ.





## కొత్త 'కాంతార' కి సెంచరీ సునాయాసమేనా!



## 'దీపికకు అంత టైమ్ లేదులే'.. డెబ్యూ డైరెక్టర్ సెటైర్లు..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. బీ టౌన్ లో స్టార్ హీరోలందరితో కలిసి నటించిన అమ్మడు.. వేరే లెవెల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుందనే చెప్పాలి. ఇప్పటి వరకు అనేక సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్న దీపిక.. ఇప్పుడు మరిన్ని చిత్రాలతో బిజీగా ఉన్నారు.కల్కి 2898 ఏడీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన దీపిక.. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో వర్క్ చేస్తున్నారు. కానీ ఇటీవల స్పిరిట్ తో పాటు కల్కి సీక్వెల్ ప్రాజెక్టులను చేజార్చుకున్నారు. కేవలం 8 గంటలు మాత్రమే పనిచేస్తానని దీపిక చెబుతుండడంతో ఆయా సినిమాల మేకర్స్ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది.దీంతో దీపిక చెబుతున్న 8 గంటలపాటు వర్క్ చేసే విషయంపై సినీ వర్గాల్లో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కొందరు ఆమెకు మద్దతు తెలుపుతుంటే.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇంకొందరు దీపికపై సెటైర్లు వేస్తున్నారు. ఇప్పుడు బాలీవుడ్ దర్శకురాలు ఫరాఖాన్ కూడా అదే చేశారు.రీసెంట్ గా ఆమె బీ టౌన్ నటుడు రోహిత్ సరఫ్ ఇంటికి వెళ్లగా.. ఆ సమయంలో యూట్యూబ్ వ్లాగ్ షూట్ చేశారు. అప్పుడు ఫరా ఖాన్.. రోహిత్ సరఫ్ తల్లి ఫేస్ ను రివీల్ చేశారు. ఆమెను అంతా చూడటం ఇదే తొలిసారి. దీంతో ఆ సమయంలో ఫరా.. దీపికను ఓ సినిమా కోసం ఒప్పించడానికి కూడా ఇంత టైమ్ పట్టదని వ్యంగ్యంగా మాట్లాడారు.అప్పుడే ఫరా ఖాన్ చెఫ్.. దీపిక మన షోకు ఎప్పుడొస్తారని అడిగారు. అప్పుడు ఆమెకు టైమ్ లేదని



అన్నారు. రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే వర్క్ చేస్తుందని అన్నారు. అందుకే షోలో పార్టిసిపేట్ చేసే అంత సమయం లేదని సెటైర్ వేశారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కాగా.. ఇక్కడ మరో విషయమేమిటంటే.. దీపిక హీరోయిన్ గా డెబ్యూ మూవీ ఫరాఖాన్ తోనే చేశారు. షారుక్ ఖాన్ సరసన ఓం శాంతి ఓం లో నటించారు. ఆ తర్వాత న్యూ ఇయర్ మూవీకి గాను మరోసారి ఫారాతో చేతులు కలిపారు. అందులోనూ షారుకే హీరోగా నటించడం గమనార్హం. మొత్తానికి దీపిక నిర్ణయం ఫరాకు నచ్చనట్లు ఉంది. అందుకే సెటైర్ వేసినట్లు అర్థమవుతుంది.